క్లుప్తంగా

ఘనంగా ఆసర్ల గంగమ్మ జాతర


ప్రత్యేక అలంకరణలో ఆసర్ల గంగమ్మ

గాలివీడు : మండల పరిధి ప్యారంపల్లి గ్రామం నడిఒడ్డున వెలసిన ఆసర్ల గంగమ్మ జాతర సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి, విశేషంగా అలంకరించారు. గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. జాతర సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం కనిపించింది. సోమవారం రాత్రి నిండు జాతర జరుగనుండటంతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆలయ పునఃప్రతిష్టలో ప్రభుత్వవిప్

ఓబులవారిపల్లె : బొమ్మవరం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి సోమవారం ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డిలు పాల్గొన్నారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డం చెంగల్ రాయుడు, గుండయ్య నాయుడు, వెంకటేశ్వరరాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

32 మద్యం బాటిళ్లు స్వాధీనం

సిద్దవటం : మండలంలోని జ్యోతి గ్రామంలో 32 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ తమకు జ్యోతి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు స్థానికుల నుంచి సమాచారం రావడంతో గ్రామానికి చెందిన గంగిరెడ్డి నివాస గృహంలో తమ సిబ్బందితో వెళ్లి దాడులు జరిపి అక్రమంగా నిల్వ ఉంచిన 32 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. గంగిరెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు. 32 మద్యం బాటిళ్ల విలువ రూ.3,200 చేస్తాయన్నారు.

పెనగలూరు విద్యార్థిని కాలేజ్ టాపర్


విజ్ఞారెడ్డి

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన గణపతి రెడ్డి విజ్ఞారెడ్డి అనే విద్యార్థినికి తిరుపతి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతూ 466 మార్కులు సాధించి కాలేజీ టాపర్ (ఎంపీసీలో)గా నిలిచింది. ఈ మార్కులు సాధించడంపట్ల విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

గడ్డివామి దగ్ధం



నందలూరు : పాటూరు ఎస్టీ కాలనీలో గడ్డివామి దగ్ధమైన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గడ్డివామి దగ్ధం అవ్వడాన్ని గమనించిన యజమాని రమణయ్య వెంటనే రాజంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేరవేశారు. ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినట్టు చెప్పారు. రూ.10 వేలు నష్టం జరిగినట్టు యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు.

అంబేడ్కర్ అడుగుజాడలతోనే సమసమాజ నిర్మాణం

- ఘనంగా భారతరత్న డా.బీఆర్. అంబేడ్కర్ జయంతి
- నివాళి అర్పించిన ఎమ్మెల్యే ఆకేపాటి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రాజంపేట టౌన్ : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఆర్ అండ్‌బీ బంగ్లా వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆకేపాటి విలేకరులతో మాట్లాడారు. అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. జాతీయ సమైఖ్యతకు అంబేడ్కర్ సింబల్‌గా నిలుస్తారని తెలిపారు. ఎన్నో వివక్షల నడుమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ప్రపంచంలోనే ఎవరు అందుకోలేనన్ని డిగ్రీలు తీసుకొని విద్యారంగంలో ప్రతి ఒక్కరికి అంబేడ్కర్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంఘ సంస్కర్తగా అనేక ఉద్యమాలు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ బాటలో నడిచినప్పుడే సమసమాజం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, వైఎస్సార్ వివిధ విభాగాల నాయకులు దండు గోపి, దాసరి పెంచలయ్య, కమలాకర్, గొంటు మణి, బొజ్జా పెంచలయ్య, మధుబాబు, గురుమూర్తి, పాపినేని విశ్వనాథ్‌రెడ్డి, డి.భాస్కర్‌రాజు, డీలర్ సుబ్బరామిరెడ్డి, రఘురామిరెడ్డి, మిర్యాల సురేఖ, సనిశెట్టి నవీన్‌కుమార్, దయానంద, రఘురామిరెడ్డి, బింగి హరి, రామ్‌నగర్ శివ తదితరులు పాల్గొన్నారు.


నందలూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి


రైల్వేకోడూరు అర్బన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కొరముట్ల

నందలూరు : ప్రపంచ ప్రజ్ఞాశీలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నందలూరు బస్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరానికి అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొబ్బిళ్ల త్రినాథ్, పల్లె మాధవి, గుండు మల్లికార్జున రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, అడ్వకేట్ షేక్, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, ఆనాల మధు యాదవ్, కాకి చంద్ర, ఇబ్బు బాయ్, ఎముక దుర్గయ్య, నవాజ్, అజీజ్, ఆది, వాణి, దేవి, శిరోమణి, లక్ష్మీదేవి, విజేయుడు, ఏలుమలై తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు కూటమి ప్రభుత్వం తూట్లు

రైల్వేకోడూరు అర్బన్ : బడుగు బలహీన, పేద వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు విమర్శించారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి 134వ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్‌సీపీ నాయకులు, దళిత సంఘాలు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరూ తమ హక్కులను పొందడానికి అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఆయన ఏ కులానికి చెందిన వాడు కాదని, అంబేడ్కర్ దేశ సంపద అని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి నాయకులు రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడతూ ప్రజల హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. కూటమి నాయకుల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా అన్ని వర్గాల హక్కులను కాపాడి పాలించిన ఘనత దివంగత సీఎం వైఎస్సార్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలకే చెల్లిందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నమ్మ, సీహెచ్ రమేష్, మందల నాగేంద్ర, తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, తుమ్మల సురేష్, ఇనమాల మహేష్, అన్వర్‌బాషా, కరీముల్లా, లక్ష్మీనారాయణమ్మ, అరుణ, ముజీబ్, రఘు, సలాం, బండారు మల్లికార్జున, దామర్ల సిద్దయ్య, నంద బాల, డీపీ రమణ తదితరులు పాల్గొన్నారు.


రాయచోటి అర్బన్: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్, వైఎస్‌ఆర్‌సీపీ నేతలు, కౌన్సిలర్లు

స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

రాయచోటి అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు, స్ఫూర్తి ప్రదాత అని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్‌లు అన్నారు. సోమవారం పట్టణంలోని వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహింపబడ్డాయి. మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సీపీ నేతలతో కలసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నేతలు విజయభాస్కర్, కొలిమి హారూన్‌బాషా, సుగవాసి శ్యామ్‌కుమార్, ఈశ్వర్, బుజ్జిబాబు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలు జవాబుదారీతనంగా ఉండాలి


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గాలివీడు : మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి కుటుంబంపై కూటమి నాయకులు ఆరోపణలు చేయడాన్ని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కూర్మాయాగారి రమేష్ రెడ్డి, నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సత్యారెడ్డి ఖండించారు. సోమవారం పక్కీరారెడ్డిగారిపల్లెలోని యదుభూషణ్‌రెడ్డి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఆర్‌ఆర్ కుటుంబం గత 60 సంవత్సరాలుగా విలువలతో కూడిన రాజకీయాలు చేసిందే తప్ప నీఛ రాజకీయాలు చేయలేదని, అటువంటి కుటుంబం మీద అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎంతోమంది ఆర్‌ఆర్ కుటుంబంతో రాజకీయంగా లబ్ధి పొందారన్నారు. దాదాపు 25 సంవత్సరాలు రమేష్ రెడ్డి టీడీపీకి చేసిన సేవలను రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అటువంటి కుటుంబంపై ఆరోపణలు చెయ్యడం సమంజసం కాదని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం వచ్చి దాదాపు సంవత్సరం కావస్తున్నా సూపర్ సిక్స్ పథకాలను గాలికొదిలేశారని, ఇచ్చిన హామీలపైన దృష్టి పెట్టకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి గానీ ఏ ప్రజాప్రతినిధి అయినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేలా రాజకీయాలు చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జనరల్ సెక్రటరీ చిన్నావుల చిన్నపరెడ్డి, మైనార్టీ నాయకులు జాఫర్, వైఎస్సార్ సీపీ యువ నాయకులు రెడ్డి కుమార్, వినోద్, పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లలు దాటిన అభిమానం

పుల్లంపేట : రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు కువైట్‌లో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. జై భీమ్ సేవా సంఘం అధ్యక్షులు చంద్రమౌలి ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, సభ్యులు కువైట్లోని ఉమేరియా పార్కులో మహనీయుడు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌలి మాట్లాడుతూ జీవితంలో అంబేడ్కర్ ఎదుర్కొన్న ఆటుపోట్లను ఎవరూ ఉండకూడదని రాజ్యాంగాన్ని తీసుకొచ్చారన్నారు. పీడిత ప్రజల హక్కుల కోసం, కుల దురాహంకారాన్ని నిర్మూలించడానికి అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటాన్ని యావత్తు ప్రపంచం కీర్తించడం మనందరికీ గర్వకారణమన్నారు. విద్య అనేది తెలియని జాతులకు విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలియజేసి వారి అభ్యున్నతికి బాటలు వేసిన విద్యా ప్రదాత అని అభివర్ణించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను అందరికి తెలియజేయడమే కాక ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు గురయ్య సుధాకర్, నాగరాజు బాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కువైట్‌లోని ఉమేరియా పార్కులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

ఓబులవారిపల్లె : అధైర్య పడవద్దు అండగా ఉంటామని అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి సానుగారి సుబ్బారెడ్డితో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సానుగారి సుబ్బారెడ్డిని పున్నాటివారిపల్లిలో బైక్ ఢీ కొనడంతో గాయపడిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పున్నాటి కృష్ణారెడ్డిని, మంగంపేట ఆర్‌ఆర్-1 గ్రామంలో ఇటీవలే కూటమి నాయకుల దాడిలో గాయపడిన వైఎస్సార్‌సీపీ నాయకులు జి.శ్రీనివాసులను ఆయన పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి సానుగారి సుబ్బారెడ్డి ఆరోగ్యం విషమించిందన్న విషయాన్ని తెలుసుకొని కొరముట్ల వారి స్వగృహంలో ఆయన ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులతో వాకబు చేశారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్‌పీ జయపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, రాయలసీమ జోనల్ బూత్ అధ్యక్షుడు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, పునాది ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, గల్లా శ్రీనివాసులు, సిద్దు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఓరుగంటి రాజ్యలక్ష్మీకి నివాళి

రైల్వేకోడూరు అర్బన్ : మంగంపేట మాజీ సర్పంచ్ ఓరుగంటి రామలింగయ్య సతీమణి ఓరుగంటి రాజ్యలక్ష్మి దశదిన కర్మలకు సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే వారి కుమారులు ఓరుగంటి నవీన్‌కుమార్, అనీల్‌కుమార్‌లను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు శివారెడ్డి, తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, అమర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలి

రైల్వేకోడూరు అర్బన్ : సమాజంలో ప్రతి ఒక్కరికీ అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలని అందులో భాగంగానే అగ్నిమాపక వారోత్సవాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారి విజయ్‌కుమార్ సోమవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. కరస్పాండెంట్ ఎంవీ కుమార్, డాక్టర్ రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల ప్రజలు ఎంతగానో నష్టపోతారని, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట ఫైర్ ఆఫీస్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించే కరపత్రాలను రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజరు రమణయ్య, రాజంపేట ఫైర్ ఆఫీసర్ మాబుసుభాన్‌లు విడుదల చేశారు. అగ్నిప్రమాదంలో చనిపోయిన సిబ్బందికి కూడా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సుబ్రమణ్యం, బి.శివ, పి.రవీంద్రబాబు, రాజేష్, ఎస్.వెంకటసుబ్బయ్య, సి.రవీంద్రబాబు, రాజన్న, టి.రమేష్‌బాబు, నాగూరు బాషా, టి.శివయ్య పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లి : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ రవీంద్ర పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాలకు ముఖ్య అతిథిగా ఎస్ఐ రవీంద్ర హాజరయ్యారు. ముందుగా అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముందుగా అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వారి చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సుదర్శన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.


రాజంపేట: కరపత్రాలు విడుదల చేస్తున్న అధికారులు


కోడూరులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

వాహన తనిఖీ

సిద్దవటం : మండల కేంద్రంలోని ఫారెస్టు చెక్ పోస్టు వద్ద సోమవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించినట్టు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనాల తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

శివాలయంలో పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని భుజంగేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పవన్‌కుమార్ శర్మ ఆలయంలోని శివలింగానికి ప్రత్యేకాభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

జిల్లా అభివృద్ధిపై బాబు, లోకేష్‌లకు చిత్తశుద్ధి లేదు

రాయచోటి అర్బన్ : గతంలో సంభవించిన వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునఃనిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్నేళ్ల క్రితం కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునఃనిర్మించాలన్న ధ్యాస కూటమి పాలకులకు లేకపోవడం దారుణమన్నారు. పెండింగ్ పనులను యుద్ధప్రాపతిపదికన పూర్తిచేయించి కరువు ప్రాంతమైన అన్నమయ్య జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. పక్కజిల్లా వాసులైన ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడైన మంత్రి లోకేష్‌లకు అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచోటి - పింఛా, వేంపల్లి మార్గాలు దారుణంగా ఉందన్నారు. నత్తనడకన సాగుతున్న పనుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ తీరని అలసత్వం వహిస్తున్నారన్నారు. జలజీవన్ మిషన్ నిధులను సద్వినియోగం చేసుకోలేని స్థితిలో పంచాయతీ రాజ్ శాఖ ఉండడం దౌర్భగ్యమన్నారు. వెంటనే జిల్లా ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చేలా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్‌అలీ, జిల్లా చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా, నేతలు గిరిబాబు, ఖదీర్, దర్బార్, హఫీజుల్లా, చెన్నక్రిష్ణ, బాబాసర్దార్, ఖాదర్‌ఖాన్, రమణమ్మ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కరుడు.. అసామాన్యుడు

అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన డా. బీఆర్ అంబేడ్కర్ అసామాన్యుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు ఘన నివాళి అర్పించారు. ఒకే దేశం.. ఒకే చట్టం ఉండాలని రాజ్యాంగం తీసుకొచ్చిన మహనీయుడని వారు పేర్కొన్నారు. అలానే ఆయన ప్రసాదించిన స్వేచ్ఛ, మానవత్వం, సమానత్వం, లౌకికత్వం తదితరాలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆలోచనలు, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్దామని పిలుపునిచ్చారు. పలుచోట్ల సామాజిక సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్


రాజంపేట: డా. బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాలమహానాడు నేతలు


రాయచోటి అర్బన్: నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాలు


వీరబల్లి: ఆమూరివాండ్లపల్లిలో స్వీట్ల పంపిణీ


రాయచోటి జగదాంబసెంటర్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..


రామాపురం: మండల కేంద్రంలో..


ఓబులవారిపల్లె: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్, రూపానందరెడ్డి


చిన్నమండెం: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డీహెచ్‌పీఎస్ సభ్యులు


రాజంపేట టౌన్: వక్తృత్వ పోటీల్లో విజేత దండు గగనశ్రీకి బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు


సుండుపల్లె: రాజ్యాంగ నిర్మాతకు నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు


రాజంపేట టౌన్: నివాళులర్పిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు


పెనగలూరు: అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న యువకులు, చిన్నారులు


సంబేపల్లె: శిబిరంలో రక్తదానం చేస్తున్న శ్రీనివాసులు


వీరబల్లి: అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంపీపీ తదితరులు


సిద్దవటం: అంబేడ్కర్ నేషనల్ విజన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వివాదాస్పద దారి సమస్య పరిష్కారం

పెనగలూరు : మండలంలోని ఎస్‌ఆర్ పురం పంచాయతీ పల్లంపాడు గ్రామంలో వివాదాస్పదంగా ఉన్న దారి సమస్యను తహసీల్దార్ అమరేశ్వరీ, ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డిలు ఎట్టకేలకు పరిష్కరించారు. గత ఆరు సంవత్సరాలుగా పల్లంపాడు గ్రామంలో రెండు వర్గాల మధ్య ఈ దారి విషయమై ఘర్షణ వాతావరణం నెలకొనడమే కాక కోర్టు వరకు వెళ్లింది. ప్రజలు వెళ్లే దారిని ఓ వర్గం వారు ఆక్రమించుకొని ఇతరులను పోనివ్వకుండా కంచెను అడ్డం వేశారు. దీంతో దారి సమస్యపై తీవ్ర వాగ్వాదాలు జరిగి పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టుకున్నారు. సోమవారం తహసీల్దార్, ఎస్ఐ రంగంలోకి దిగి ఇరువర్గాలకు సర్దిచెప్పి పాత దారిని తిరిగి ఏర్పాటు చేశారు. ఈ దారి సమస్య పరిష్కారం కావడంతో రెండు వర్గాలతోపాటు గ్రామంలో ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

వైభవంగా ముగిసిన రామనవమి ఉత్సవాలు


రాజంపేట టౌన్: తుమ్మల అగ్రహారంలో సీతారాముల కల్యాణ మహోత్సవం


రాయచోటి టౌన్: కొత్తపేటలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

చిట్వేలి/రాయచోటి టౌన్/వీరబల్లి/రాజంపేట టౌన్/పుల్లంపేట : వైభవంగా జరుగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా చిట్వేలి మండలంలోని రాజుకుంటలో, రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాలయంలో, వీరబల్లి మండలంలోని పెద్దవీడు పంచాయతీ గ్రంధంవాండ్లపల్లిలోని రామాలయంలో, రాజంపేట పట్టణ పరిధిలోని తుమ్మల అగ్రహారంతోపాటు పుల్లంపేట మండలంలోని దొండ్లోపల్లిలో కనుల పండువగా కల్యాణోత్సవాలను జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు పానకం, వడపప్పులతో పాటు అన్నప్రసాదాలను అందజేశారు. సాయంత్రం వసంతోత్సవాలు చల్లుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

లక్కిరెడ్డిపల్లి : ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకొని దైవ మార్గంలో నడవాలని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కోనంపేట, గాలివీడుకు వెళ్లే రోడ్డు మార్గంలో వెలసిన నూతన శివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శివలింగానికి అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరమేశ్వరుని ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి ఈ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి, రామాపురం మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డిలను దుశ్శాలువాలతో సత్కరించారు.